'ఫీజుల దోపిడీపై ఆందోళనలు నిర్వహిస్తాం'

భగత్‌నగర్, ఏప్రిల్ 28: ప్రైవట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీపై ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తామని భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా అధ్యక్షుడు సందగణేష్ అన్నారు. ఆదివారం నగరంలోని ముకరంపురలోని జిల్లా కార్యాలయంలో నగర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజులు పెరగడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరమతున్నారన్నారు. సమావేశంలో కుమార్, నవీన్, తిరుపతి, మహేష్, అఖిల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు సమస్యలపై

ఏనాడైనా పోరాడారా...?

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేసిన ఘనత బీజేపీదే
- బీఆర్‌ఎస్ అభ్యర్థి కేసీఆర్ కుటుంబానికి మూటలు మోశాడు
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

హుజూరాబాద్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు వినోద్‌కుమార్, రాజేందర్‌రావు ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాడారా అని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. హుజూరాబాద్‌లో ఇంటింటా బీజేపీ పేరుతో ఆదివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల



హుజూరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

తో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీజేపీదన్నారు. కరీంనగర్-వరంగల్, సిద్దిపేట, హన్మకొండ నేషనల్ హైవేల అభివృద్ధికి నిధులు తెచ్చిన చరిత్ర తనదన్నారు. ఐదేళ్లలో వేల కోట్ల రూపాయలు గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామ న్నారు. గతంలో ఎంపీగా ఉన్న వినోద్‌కుమార్ కేసీఆర్ కుటుంబానికి మూటలు మోశాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఈ ఎన్నికల తర్వాత ఐదేళ్ల వరకు వ్యాపారాలు చేసుకుంటారే తప్ప ప్రజలకు కనబడరన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ విష ప్రచారం చేస్తోంద న్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసి న కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే బీజేపీపై బురద జల్లుతున్నారన్నారు. తాను పక్కా లోకల్... బీఆర్‌ఎస్ అభ్యర్థి నాన్ లోకల్ అని, కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల తర్వాత కనబడరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. దళితులకు ఏటా 1.25 లక్షల మంది పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించిందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలోనే దళితులైన రాంనాథ్‌కోవింద్, ద్రౌపతిముర్మును రాష్ట్రపతులను చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిన్నా ఆలోచనలను అమలు చేస్తుందని, సుప్రీం కోర్టు వద్దన్న మతపరమైన రిజర్వేషన్లు తెచ్చి పేదల పొట్టకొట్టిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తామని కేసీఆర్ ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఖండించలేదన్నారు. పోడు భూములపై పోరాడింది బీజేపీ అన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను పక్కాగా రద్దు చేసి పేదలకు పంచుతా మన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, గంగిశెట్టి రాజు, మాడ గౌతమ్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌చంద్రారెడ్డి, కిషన్, లింగారెడ్డి, రమేష్, వి విజయ్, సంజీవ్, సంజీవరెడ్డి, రాజు, వేణు, కుమార్, ప్రవీణ్, ప్రభాకర్, శశిధర్, కరుణాకర్ పాల్గొన్నారు.

● ప్రజల కోసం.. ధర్మరక్షణ కోసం జైలుకు

భగత్‌నగర్: ప్రజల కోసం, ధర్మరక్షణ కోసం జైలుకెళ్లిన చరిత్ర తనదని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోఎల్‌ఐసీ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం 12 వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చానన్నారు. ప్రజా సమస్యలపై తాను పోరాడనని, మళ్లీ ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను చేసిన పోరాటాలకే కేసీఆర్ ఫాం హౌస్‌ను విడిచి ప్రజల వద్దకు వచ్చానన్నారు. ఎల్‌ఐసీ ఏజెంట్ల ఫెడరేషన్ భవన్‌కు ట్రాన్స్‌ఫార్మర్ ఇప్పించడంతోపాటు ఎంపీల్యాడ్స్ నిధులతో ఎల్‌ఐసి ఏజెంట్ల అసోసియేషన్ భవనాలకు సౌకర్యాలు కల్పించే బాధ్యత తనదన్నారు.



ప్రచార కరపత్రాలను అందిస్తున్న బండి సంజయ్



ఎల్‌ఐసీ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

రేవంత్, సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్

- సంజయ్‌ని గెలిపించేందుకే అనామకుడికి కాంగ్రెస్ టికెట్
- బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 28: కరీంనగర్‌లో బీఆర్‌ఎస్‌ను ఓడించి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించేందుకు రేవంత్‌రెడ్డి డమ్మీ అభ్యర్థిని పోటీలో నిలిపారని బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు విమర్శించారు. ఇది రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ మధ్య జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్‌కు నిదర్శనమన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యులు, ముఖ్యకార్యకర్తల సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వర్షాకాలంలోపే మానేరు రివర్‌ఫ్రంట్‌ను పూర్తి చేసి కరీంనగర్‌ను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేవారన్నారు. ఇప్పుడు ఆ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు తోకాడిస్తున్నారని, ప్రజాశక్తికి మించిన శక్తి ప్రజాస్వామ్య వ్యవస్థలో మరొకటి లేదని అన్నారు. 10, 12 పార్లమెంట్ స్థానాలను గెలిపించి తమ చేతిలో పెడితే కేసీఆర్ కు రాష్ట్రాన్ని శాసించే శక్తి ఏడాదిలో వస్తుందన్నారు. ఇప్పుడు తోకాడిస్తున్న డీసీపీలు, ఏసీపీలు, పోలీసులు మళ్లీ మనముందు వచ్చి నిలబడతారని అన్నారు. గంగుల కమలాకర్ 50 వేల మెజార్టీతో గెలుస్తారని విశ్వాసం ఉండగా మూడు వేల మెజార్టీతో గెలిచారని అన్నారు. ఈ మెజార్టీ ప్రజలు తగ్గించలేదు.. మనకు మనమే తగ్గించుకున్నామన్నారు. మన కోసం, భావితరాల కోసం కష్టపడి మళ్లీ బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవలసిన అవసరముందని కేటీఆర్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ సీఎం అవుతారం టున్నారని, ఆయన ఎంత మేధావో అర్థం చేసుకోవాలన్నారు. మ్యాచ్‌ఫిక్సింగ్‌తో రేవంత్‌రెడ్డి సంజయ్‌ని గెలిపించేందుకు డమ్మీ అభ్యర్థిని పెట్టారని విమ ర్శించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్న వారిని ఓడిస్తే దేవుళ్లు కూడా సంతోషిస్తారని, బీజేపీ నేతలను ఓడించాలని పిలుపునిచ్చారు.

● కరీంనగర్‌లో ఓట్లు అడిగే హక్కు నాకే ఉంది...

- బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్ ఓటర్లను ఓట్లు అడిగే హక్కు తనకే బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ అన్నారు. ఎంపీగా, న్యాయవాదిగా కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు, అధికారులతో గట్టిగా వాదించి, కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ ఇవ్వకుంటే సుప్రీం కోర్టులో కేసు వేస్తానని, 20 లక్షల ఫీజుతో అడ్వకేట్‌ను మాట్లాడానని చెప్పడంతోనే స్మార్ట్‌సిటీ ఇచ్చారని అన్నారు. ఎంపీగా బండి సంజయ్‌కుమార్ ఒక్క నవోదయ పాఠశాల తేలేదని, కొండగట్టు, వేములవాడకు ఒక్క రూపాయి తీసుకు రాలేదని విమర్శించారు. కొండగట్టు ఆలయానికి 33 ఎకరాల అటవీ భూమిని ప్రభుత్వంతో ఇప్పించానని అన్నారు. జడ్పీ సమావేశాలకు కూడా హాజరు కానీ ఎంపీ బండిసంజయ్ ధర్మం అంటారని, ధర్మం అంటే ఆయనకిచ్చిన బాధ్యతను నెరవేర్చడమేనన్నారు. ప్రజలకు ఏమి చేశావని ప్రశ్నించారు. సమావేశంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ ముఖ్య కార్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

● కాంగ్రెస్, బీజేపీవి దొంగ హామీలు

తిమ్మాపూర్: కాంగ్రెస్, బీజేపీ దొంగ హామిలు ఇచ్చి గెలిచాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ మానకొండూర్ నియోజకవర్గ బూత్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పతనం మొదలైందని, కాంగ్రెస్ హామీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నట్లు కొందరు ప్రచారం చేస్తున్నరని, గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బీఆర్‌ఎస్‌లోనే ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, జడ్పీ చైర్‌పర్సన్ కనమల్ల విజయ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్ సల్ల శారద, నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కరీంనగర్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్



అలుగునూర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

ఘనంగా బోనాలు

వీణవంక, ఏప్రిల్ 28: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో రేణుక ఎల్లమ్మతల్లి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గౌడ కులస్థులు రేణుక ఎల్లమ్మ తల్లి అలయాన్ని నిర్మించారు. ఆదివారం గ్రామంలోని గౌడ కులస్థులు బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పుల్ల మధ్య వెళ్లి మొక్కులు చెలించారు. పూనకం వచ్చిన మహిళలు నృత్యాలు చేస్తు భవిష్యవాణి వినిపించారు.

● **గన్నేరువరం:** మండలంలోని ఖాసింపేట గ్రామంలో పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా ఇంటికో బోన మెత్తుకొని డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకుని అమ్మ వారికి నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండా లని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంప మల్లీశ్వరి వెంకన్న, ఎంపీటిసి ఏలేటి స్వప్న చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.



పోతిరెడ్డిపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్నా మహిళలు భక్తులు

నేడు నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు సోమవారం చివరి రోజని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలాసత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఉపసంహరించుకునే వారు నిర్ణీత నమూనాతో కలెక్టరేట్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్ల ఉపసంహరణకు వచ్చే దరఖాస్తులను ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం అనుమతించబోమని స్పష్టం చేశారు. నామినేషన్లను ఉపసంహరించుకునే వారు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.


మానేరు జలాశయం కట్టపై వాకర్స్ శ్రమదానం

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 28: మానేరు జలాశయం కట్టపై విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలను లేక్ అవుట్‌పోస్ట్ ఆర్‌ఎస్‌ఐ సురేష్ ఆధ్వర్యంలో వాకర్స్ ఆదివారం ఉదయం శ్రమదానంతో తొలగించారు. కరీంనగర్ ప్రజలు కట్టపైకి వచ్చి సేదతీరే కుర్చీల పక్కన ఉన్న ముళ్లపొదలతో పాటు కట్టపై పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో మానేరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, స్విమ్మర్స్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, లేక్ అవుట్‌పోస్ట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మరణం తీరని లోటు

భగత్‌నగర్, ఏప్రిల్ 28: సీపీఐ సీనియర్ నాయకుడు సామలమల్లేశం అకాల మరణం పార్టీకి, కార్మిక లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సీపీఐ, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు సామల మల్లేశం ఆదివారం ఉదయం మృతి చెందారన్నారు. ఆయన క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. సిరిసిల్ల పట్టణంలో బద్దం ఎల్లారెడ్డి పేరున ఒక కాలనీ ఏర్పాటు చేసి, అక్కడ అనేక మంది పేదలకు ఇళ్లు నిర్మించి పంపిణీ చేశాడన్నారు. ఆయన మృతికి సీపీఐ పక్షాన తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తోందన్నారు.

పేదవారి ఫ్రిజ్‌కు ఆదరణ



ఎన్ని ఆధునిక పరికరాలు వచ్చినా పేదవారి ఫ్రిజ్ అయిన రంజాన్లు, కుండలకు ఆదరణ తగ్గలేదు. ప్రజలకు ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడంతో సహజ సిద్ధంగా నీటిని చల్లబరిచే రంజాన్లు, కుండలను కొంటున్నారు. ఎండలు పెరగడంతో నగరంలోని వ్యాపారులు వివిధ ప్రాంతాల నుంచి కుండలు, రంజాన్లు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. వాటికి ఆధునిక హంగులు అద్దుతూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. మట్టితో తయారు చేసిన వాటర్ బాటిల్స్‌కు మంచి గిరాకీ ఉందని వ్యాపారులు తెలుపుతున్నారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫ్, ఆంధ్రజ్యోతి, కరీంనగర్



కుండలను కొనుగోలు చేస్తున్న మహిళలు



మట్టితో చేసిన వాటర్ బాటిల్





కుండలు



రంజాన్లు

వాహనాల తనిఖీ

మానకొండూర్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం మానకొండూర్‌లో సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. తూర్పు దర్వాజ బస్టాండ్ వద్ద జమ్మికుంట నుంచి కరీంనగర్ వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు డబ్బు తీసుకెళ్తున్న వారు ఆధారాలు ఉంచుకోవాలని చెప్పారు. 50వేల రూపాయలకు మించి తీసుకెళితే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వాహనదారుడి మృతి


హేమంత్(ఫైల్)

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 28: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి సంతోష్‌నగర్‌లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరుక హేమంత్(22) మృతి చెందాడు. శనివారం అర్ధరాత్రి బస్సుకు హైద్రాబాద్‌కు వెళ్లాల్సిన మిత్రుడికి వీడ్కోలు పలికేందుకు హేమంత్ మిత్ర బృందం షిర్కే బస్టాప్‌కు వెళ్లారు. అక్కడ వేరే మిత్రుడి వాహనాన్ని తీసుకున్న హేమంత్, మణికంఠలు సంతోష్‌నగర్ వైపు వెళ్లారు. ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కరెంట్ పోల్‌ను బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో హేమంత్ తల, మొహంపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల ఉన్న మణికంఠ గాయపడ్డాడు. కాగా 25 రోజుల క్రితమే హేమంత్ సింగరేణిలో ఉద్యోగం సాధించాడు. కారుణ్య నియామకాల కింద హేమంత్ తండ్రి శంకర్ మెడికల్ ఇన్వాలిడేషన్ అవడంతో యాజమాన్యం 25 రోజుల క్రితం వకీల్‌పల్లె గనిలో పోస్టింగ్ ఇచ్చింది.

హార్వెస్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 28: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి హార్వెస్టర్ ఢీకొన్న సంఘటనలో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన గాజులపల్లి ముత్యం తీవ్ర గాయాలపాలయ్యాడని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన మహారాష్ట్రకు చెందిన హార్వెస్టర్ డ్రైవర్ రాంనేని రాజబాపుపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ముత్యం తన ద్విచక్రవాహనంపై గొల్లపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా బొప్పాపూర్ శివారులో ఎదురుగా వస్తున్న హార్వెస్టర్ ముత్యం బైక్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందన్నారు.

కాగితాలకే పరిమితమైన అటవీ ప్లాంటేషన్

● ప్లాంటేషన్ లేకున్నా మొక్కల కాపాలాదారు..?
● అధికారి తీరుతో ప్రభుత్వ ఖజానా పక్కదారి?

కోనరావుపేట, ఏప్రిల్ 28: కోనరావుపేట మండలం శివంగలపల్లి బీట్ పరిధిలో అటవీ ప్లాంటేషన్ కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారి తీరుతో ప్రభుత్వ ఖజానా పక్కదారి పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. నాటిన మొక్కలను సంరక్షించకపోయినా సంరక్షిస్తున్నట్టు ఉన్నతాధికారులను నమ్మిస్తూ కాగితాలకే ప్లాంటేషన్‌ను పరిమితం చేసి ప్రభుత్వం నుంచి నిర్వహణ ఖర్చు చేస్తున్నామని బిల్లులు తీసుకుంటూ, వాచ్‌మన్ పేరు మీద బిల్లు పొందుతూ ఓ అటవీశాఖ అధికారి నిధులు కాజేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం శివంగలపల్లి బీట్ పరిధిలో 2022-23 సంవత్సరంలో కంపార్ట్మెంట్ నెంబర్ 176/3లోని 41 హెక్టార్లను ప్యాచ్ 1 ప్యాచ్ 2 ప్యాచ్ 3 మూడు భాగాలుగా ఏర్పాటు చేసి అందులో సుమారు 11 వేల మొక్కలను అటవీశాఖ అధికారులు నాటారు. కానీ అందులో నాటిన ఏ ఒక్క మొక్కను కూడా అధికారులు సంరక్షించలేదు. అందులో లేని మొక్కలు ఉన్నాయంటూ వాటి నిర్వహణకు ఖర్చులు ప్రభుత్వం నుంచి పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మొక్కలు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేశాం

- బాపు రాజు, వెంకటాపూర్, సెక్షన్ అధికారి



ఫారెస్టు పరిధిలోని 25 ఎకరాల్లో ప్లానిటేషన్ చేశాం. కొంత మంది భూములు ఆక్రమించుకుంటూ ఇవి మా భూములేనని పెట్టిన మొక్కలను ధ్వంసం చేశారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేశాం. ఆ భూములను కాపాడడానికి వాచర్‌ను నియమించాం. ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నాం. కొంత మంది భూమిని ఆక్రమించుకు నేందుకు ప్రయతిస్తూ మొక్కలను ధ్వంసం చేస్తున్నారు.


మొక్కలు నాటినట్లు చూపుతూ ఏర్పాటు చేసిన బోర్డు

రాజన్న క్షేత్రంలో భక్తుల సందడి

వేములవాడ, ఏప్రిల్ 28: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తొలుత ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని తరించారు. కళాభవన్‌లో శ్రీ స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం, బాలాత్రిపుర సుందరిదేవి ఆలయంలో కుంకుమ పూజ తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన బద్దిపోచమ్మ దేవాలయం, శ్రీ భీమేశ్వరాలయం సైతం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

పీడీఎస్‌యూ రాష్ట్రకోశాధికారిగా రత్నం రమేష్ ఎన్నిక


రత్నం రమేష్

భగత్‌నగర్, ఏప్రిల్ 28: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర కోశాధికారిగా రత్నం రమేష్ ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో ఈ నెల 27న జరిగిన పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రత్నం రమేష్‌ను రాష్ట్ర కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రత్నం రమేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి సంఘం పట్ల అంకిత భావంతో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేసి సమస్యల పరిష్కారానికి, సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

సీపీఐ నాయకుడు సామల మల్లేశం మృతి

● సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు


సామల మల్లేశం(ఫైల్)

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 28: కార్మికవర్గం పక్షాన అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు చేసిన సీపీఐ సీనియర్ నాయకుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల మల్లేశం(80)వృద్ధాప్యం, అనారోగ్యంతో కన్నుమూశాడు. ఆదివారం సిరిసిల్ల పట్టణం బీవై నగర్ స్వగృహంలో మల్లేశం పార్థివదేహం ఉంచారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరమారావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు సంతాపం తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి సీపీఐ పార్టీ జెండా, పూలమాలలను మల్లేశం పార్థివదేహంపై ఉంచి నివాళులర్పించారు. పవర్‌లూం, బీడీ పరిశ్రమకు నిలయమైన సిరిసిల్లలో మూడు దశాబ్దాల పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మల్లేశం పోరాటాలు చేశారని వారు పేర్కొన్నారు. సిరిసిల్ల రాయిని చెరువులో వేలాది మంది నిరుపేదలను సమీకరించుకొని పోరాటాలు చేసి వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించారన్నారు. మల్లేశం మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని అన్నారు. మల్లేశంకు భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాల జాతర


జగ్గసాగర్‌లో నృత్యాలు చేస్తున్న పోతరాజులు


అప్పారావుపేటలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 28: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో పోచమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. జాతర కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అమ్మ వారిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేశారు. బోనాలను నెత్తిన ఎత్తుకొని పోతురాజుల నృత్యాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పోచమ్మ ఆలయంకు చేరుకున్నారు. భక్తులు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలోగౌడ కులస్థులు, భక్తులు పాల్గొన్నారు.

● కొడిమ్యాల: మండలంలోని అప్పారావుపేట గ్రామంలో ఆదివారం పెద్దమ్మ బోనాల పండగను ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ఇంటికొక్క బోనం నెత్తిన పెట్టుకొని ఆలయానికి డప్పు చప్పుళ్లతో వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు గరిగంటి పర్వతాలు, ఎడ్ల కొమురయ్య, గరిగంటి మహిపాల్, మహేష్, గ్రామ మాజీ సర్పంచ్ గరిగంటి మల్లేశం, ముదిరాజు సంఘం సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

● బొప్పాపూర్‌కు చెందిన మహిళ మృతి ● భర్తకు తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 28: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మహిళ నీతిరెడ్డి(40) అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. భర్త సురేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు.. మండలంలోని బొప్పాపూర్‌కు చెందిన సురేశ్ తన భార్యాపిల్లలతో కలిసి ఇటీవల హైదరాబాద్‌లో స్థిర పడ్డారు. భార్య నీతిరెడ్డి, కూతురు సమీక్ష ఉన్నారు. సురేశ్, దీప్తి దంపతులు తమ కూతురు సమీక్షను ఇంటి వద్ద ఉంచి నిర్మల్ జిల్లాలోని బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యానికి కారులో బయలుదేరారు. డిచ్‌పల్లి సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడడంతో నీతిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందింది.భర్త సురేశ్ తీవ్ర గాయాలతో బయట పడ్డాడు. నీతిరెడ్డి ప్రమాదంలో మృతిచెండంతో గ్రామంలో విషాదం నెలకొంది.


నీతిరెడ్డి(ఫైల్)

సౌదీ ప్రమాదంలో ఒకరి మృతి

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం


మహమ్మద్ నబీ(ఫైల్)

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ నబీ(53)సౌదీ అరేబియాలో ప్రమాదవశాత్తూ మృతిచెందగా మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరింది. నబీ గత కొన్ని రోజుల క్రితం సౌదీ అరేబియాలో ప్రమాద ఘటనలో మృతి చెందంగా గల్ఫ్ అవగాహన వేదిక చొరవతో మృతదేహం మాదాపూర్ గ్రామానికి చేరుకుంది. నబీ ఉపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం గల్ఫ్‌కు వెళ్లాడు. గత నెల 30వ తేదీన నబీ పనిచేస్తున్న కంపనీలో ప్రమాదవశాత్తు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతదేహం స్వగ్రామం రప్పించడానికి నబీ తమ్ముడు మహమ్మద్ జావిద్ గల్ఫ్ కార్మిక అవగాహన సభ్యులైన ఫరూకు, అబ్బుల్ రఫీక్‌లను సంప్రదించడంతో వారు ఇండియన్, సౌదీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతదేహం స్వగ్రామానికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. కాగా నబీకి భార్య సరీఫాతోపాటు ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోనరావుపేట, ఫిబ్రవరి 17: ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనువైన ప్రదేశంలో స్థలాలు లేకపోవడంతో క్రీడా ప్రాంగణంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆడుకునేందుకు యువకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరు తున్నారు. ఇప్పటికైనా క్రీడా ప్రాంగణాల నిర్వహణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.



సుద్దాలలో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం

ధాన్యం కుప్పలపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

● మాజీ సర్పంచ్‌కు గాయాలు

చందుర్తి ఏప్రిల్ 28: రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పలపైకి ఓ ట్రాక్టర్ దూసుకెళ్లి బోల్తా పడడంతో డ్రైవింగ్ చేస్తున్న మాజీ సర్పంచ్‌కు తీవ్ర గాయాలైన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. చందుర్తి మండల కేంద్రంకు చెందిన మాజీ సర్పంచ్ మర్రి మల్లేశం చందుర్తి నుంచి ట్రాక్టర్‌పై మోత్కురావుపేటకు వెళుతుండగా చందుర్తి శివారులోని రైతు వేదిక వద్ద రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పల పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న మల్లేశంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మల్లేశంను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై విచారణ జరుగుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ టోర్నమెంట్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అసోసియేషన్ బాధ్యులు


ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 28: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న సీనియర్ ఇంటర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. మెదక్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన పోటీలో కరీంనగర్ జట్టు విజయం సాధించగా, ఆదిలాబాద్ నల్గొండ జట్ల మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది. ఖమ్మం, ఆదిలాబాద్ జట్ల మధ్య జరిగిన పోటీలో ఆదిలాబాద్ జట్టు విజయం సాధించింది. వనపర్తి, మహబూబ్‌నగర్ జట్ల మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది.

నిజామాబాద్, కరీంనగర్ మధ్య జరిగిన పోటీల్లో కరీంనగర్ జట్టు విజయం విజయం సాధించింది. టోర్నమెంట్ కరీంనగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణపతి, వైస్ ప్రెసిడెంట్ నాయుడు, కోశాధికారి సామల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి


బుర్ర రాజమ్మ(ఫైల్)

ఎలిగేడు, ఏప్రిల్ 28: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బుర్ర రాజమ్మ(108) ఆదివారం మృతి చెందారు. ఆమె భర్త బుర్ర లస్మయ్య 35ఏళ్ల క్రితం మృతిచెందాడు. రాజమ్మకు చనిపోయే వరకు షుగర్, బీపీ ఇతరత్రా వ్యాధులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు. ఆదివారం చనిపోగా గ్రామస్థులు తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.

క్రేన్ బావిలో పడి కూలీ మృతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 28: బావిలో పూడిక తీత పనుల్లో ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడడంతో ఓ కూలీ మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో ఆదివారం ఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మారుతి కథనం ప్రకారం.. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన అంజయ్య అనే రైతు తన వ్యవసాయబావిలో పూడిక తీత కోసం మండలంలోని ఫాజుల్‌నగర్‌కు చెందిన దండుగుల కొమురయ్యకు కాంట్రాక్టు ఇచ్చాడు. ఆదివారం యాదావిధిగా బావిలో నుంచి మట్టి తీసే క్రమంలో బావి పక్కనే ఉన్న క్రేన్‌తో పాటు క్రేన్ నడుపుతున్న దండుగుల మల్లవ్వ(70), దేవయ్యలు బావిలో పడిపోయారు. మల్లవ్వకు తీవ్ర గాయాలు కాగా అక్కడే మృతి చెందింది. దేవయ్యకు స్వల్ప గాయాలు కాగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. కుమారుడు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన మల్లవ్వ మృతదేహంను తీసేందుకు పోలీసులు ప్రత్యేకంగా క్రేన్ ఏర్పాటు చేసి బావిలో నుంచి మృతదేహంను బయటకు తీశారు. క్రేన్‌తో పాటు మల్లవ్వ బావిలో పడే సమయంలో బావిలో కొమురయ్య, గంగమణి ఉన్నట్లు బాధితులు తెలిపారు. మల్లవ్వ కుమారుడు, కోడలు కలిసి బావిలు గుత్తకు పట్టుకుని జీవిస్తుంటారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహంను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కవిత్వం సరళంగా ఉండాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 28: కవిత్వం సరళంగా ఉండాలని సినీ గేయ రచయిత, నంది పురస్కార గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు అన్నారు. భవానీ సాహిత్య వేదిక ద్వారా ప్రచురితమైన 94వ పుస్తకం నగునూరి రాజన్న రచించిన శ్రీపద మంజీరాలు శ్రీపదాల సంపుటిని ఆదివారం వాగీశ్వరి డిగ్రీ కళాశాలలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త సాహిత్య ప్రక్రియ ఎవరు సృజించినా అది కవుల సొంతమైనపుడే ప్రచారానికి నోచుకుంటుందని, ఆయా ప్రక్రియల్లో రచనలు చేస్తే ప్రక్రియ నిలుస్తోందని అన్నారు. శ్రీపదాలు రూపకర్త అనుశ్రీ గౌరోజు మాట్లాడుతూ ప్రక్రియను రూపొందించింది తానే అయినా దానికి ప్రాచుర్యం తీసుకువస్తుంది కవులు, రచయితలు మాత్రమేనని అన్నారు. పుస్తకంతో ముఖాముఖిలో భాగంగా కరీంనగర్‌కు చెందిన 13 మంది కవులు, రచయిత్రులు విశ్లేషణ సమీక్షను అందించారు. కార్యక్రమంలో శ్రీపదాలు గ్రూపు అడ్మిన్ జెవి రాజు, గంప ఉమాపతి, స్తంభంకాడి గంగాధర్, బొమ్మకంటి కిషన్, కృష్ణారావు, ఉషశ్రీ, విజయలక్ష్మి, నాగవేణి, మాధవి, అనిత, నాగరాజ్, సంపత్‌కుమార్, జితేందర్‌రావు, శంకరలింగం, కుమార్, సాంబమూర్తి, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం
-మంత్రి పొన్నం ప్రభాకర్

భగత్‌నగర్, ఏప్రిల్ 28: కరీంనగర్‌లో బండి సంజయ్, వినోద్‌కుమార్, నేను ఐదేళ్ల పాటు కరీంనగర్‌లో ఎంపీగా చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పది సంవత్సరాల్లో కేంద్రంలోని బీజేపీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లు నిరూపిస్తే కరీంనగర్ ఎంపీ ఎన్నికల నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తప్పుకుంటాడని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామంలో ఆదివారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నామన్నారు. రాజేందర్‌రావును ఎంపీగా గెలిపించాలని, బావుపేట మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తామన్నారు.

మోదీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
-కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్ రూరల్, ఏప్రిల్28: మోదీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసినప్పుడు భార్య మంగళసూత్రాన్ని అమ్మి నామినేషన్ రుసుం చెల్లించానని చెప్పుకున్న బీజేపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు వందల కోట్ల డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

'కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయాలి'

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్28: కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అన్నారు. నగరంలోని డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో డీసీసీ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్, ఆరిఫ్‌లు మాట్లాడుతూ వెలిచాలా రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని అన్నారు.

'రాజేందర్‌రావును గెలిపించండి'

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 28: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. నగరంలోని 57వ డివిజన్‌లో ఆదివారం ఉదయం సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా మహమ్మద్ అజీమ్

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 28: ఇండియన్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా కరీంనగర్‌కు చెందిన మహమ్మద్ అజీమ్‌ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు



చొప్పదండిలో మాట్లాడుతున్న కేటీఆర్

చొప్పదండి, ఏప్రిల్ 28: కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మకూడదని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు అన్నారు. ఆదివారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలిచ్చిందన్నారు. ఒకే ఒక్క బస్సు ఫ్రీ హామీని అమలు చేసిందని, ఎన్నికల తర్వాత ఓట్లు వేయకుంటే అదికూడా తీసివేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచులను బెదిరిస్తున్నాడని చెప్పారు. ఎన్నికల ముందు మహిళలకు తులం బంగారం, ఇంట్లో అత్త, కోడలిద్దరికి 8 వేల రూపాయల పింఛన్ ఇస్తామని, అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇందులో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతుబంధును 15 వేల రూపాయలకు పెంచుతారని ప్రజలు నమ్మి మోసపోయారని చెప్పారు. ఒక్కసారి నమ్మితేనే ఇలా జరిగిందని, మరోసారి మోసపోవద్దని ఆయన అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు తమకు 4 వేల పింఛన్ వస్తుందనుకుంటే ఉన్న పింఛన్‌కే దిక్కులేదని అన్నారు. ఢిల్లీలో, గల్లీలో బీఆర్ఎస్ ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్‌లో డమ్మీని అభ్యర్థిగా నిలబెట్టిందని, కనీసం కార్యకర్తలను కూడా అభ్యర్థిని గుర్తు పట్టలేరని, బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకే గట్టి పోటీదారులైన జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డికి టికెట్ ఇవ్వలేదన్నారు. గళాన్ని వినిపించే వినోద్‌కుమార్‌ను ఓడించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని పోటీలో ఉంచిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, ఇంచార్జి భూపతిరెడ్డి, వీర్ల వెంకటేశ్వర్‌రావు, సింగిల్ విండో ఛైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరావు, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

రామడుగు, ఏప్రిల్ 28: వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి రాచమల్ల నవనీత అబాకస్ జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో ఆదివారం పలువురు అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినికి ప్రశంసా పత్రం రూ. 2వేల నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గన్నేరువరం, ఏప్రిల్ 28, మండలంలోని చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన బూర భూదవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బూర శ్రీనివాస్, కోశాధికారి బొల్లి రవిందర్, గాజుల లక్ష్మణ్, సదానందం, రవిందర్, నరసయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

టీ ఫైబర్ సేవలు అందేదెన్నడో?

-గ్రామ పంచాయతీల్లో నిరుపయోగంగా పరికరాలు -అధికారులు స్పందించాలంటున్న ప్రజలు

కరీంనగర్ రూరల్, ఏప్రిల్28: గ్రామ పంచాయతీల్లో పేపర్ రహిత సేవలం దించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం టీ ఫైబర్ నెట్ సేవలకు శ్రీకారం చుట్టింది. గ్రామంలో అమలవుతున్న పలు అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు, ఖర్చు, పంచాయతీ సిబ్బంది. జీత భత్యాలు, ఆదాయ వ్యయాలు, జనన, మరణ ధ్రువీ కరణ పత్రాల జారీ వంటివి డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకు రావాలన్నదే టీ ఫైబర్ నెట్ ప్రధాన ఉద్దేశం. ఇప్పటి వరకు ఫైబర్ నెట్ సేవలను వినియోగంలోకి తీసుకురాక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గతంలో ఎంపిక చేసిన క్లస్టర్ పంచాయతీలకు అందించిన కంప్యూటర్లు మూలన పడేయగా, పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలందించేందుకు ఫైబర్ నెట్ సేవలు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్ వేసే సమయంలో టీ ఫైబర్ కేబుల్ వేశారు. జిల్లా కేంద్రాల నుంచి గ్రామాలకు ఫైబర్ లైన్ వేసినప్పటికీ ఇంటర్నెట్ కేబుళ్లు లింకేజీ చేయకపోవడంతో సాంకేతిక సేవలు పొందలేక పోతున్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని 17పంచాయతీలకు సాంకేతిక సేవలందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 2017లో టీ ఫైబర్ ఇంటర్నెట్ పథకానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా అది ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో పరికరాలు నిరుపయోగంగా మారాయి.



చామనపెల్లి పంచాయతీ భవనంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్, పంచాయతీలోని టి ఫైబర్ పరికరాలు

ప్రతి గ్రామ పంచాయతీకి అవసరమైన టీ ఫైబర్ పైపులైన్ వేసి కేబుల్ బిగించారు. రెండేళ్ల క్రితం కంప్యూటర్లు, ఇంటర్నెట్ పరికరాలు, విద్యుత్ సౌకర్యం కోసం సోలార్ ప్లేట్లను అందించారు. గతేడాది నుంచి సాంకేతిక సిబ్బంది గ్రామ పంచాయతీలకు వచ్చి ట్రయల్స్ నిర్వహిస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో సేవలు అందించడం లేదు. గ్రామ పంచాయతీ పన్నులు, ఇతర రుసుములు చెల్లిస్తున్న వారికి కార్యదర్శులు చేతి రాత రశీదులను జారీ చేస్తున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. పంచాయతీల్లో ఫైబర్ నెట్ సేవలు ఉపయోగంలోకి వస్తే పంచాయతీ పరిధిలోనే అన్ని సేవలను ఉపయోగించుకోవచ్చు. వెంటనే ఫైబర్ సేవలను వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులను మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

'బీడీ కార్మికులు ఏకం కావాలి'

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 28: కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రాకుండా టేకేదారులు, బీడీ కార్మికులు ఏకం కావాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ బీడీ టేకేదారుల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో అన్నివర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు, ముస్లిం మైనార్టీలకు, మహిళలకు రక్షణ కరువైందని, మణిపూర్‌లో నిర్విరామంగా కొనసాగుతున్న మారణ కాండలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలో అనుసరించిన విధానాలను బేరీజు వేస్తే ఈ విషయం తేటతెల్లమవుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అందుకే ఈ సారి ఆకాశం బీజేపీ కాకుండా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

● కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ పాలనకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కు ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయిస్తామన్నారు. బీడీ ఆకు కాంట్రాక్టర్ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ మండలాల నుంచి బీడీ టేకేదార్లు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, ఏప్రిల్ 28: నగరంలోని 44వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బండిసంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంబేద్కర్ క్లబ్ అధ్యక్షుడు కొంపల్లి రమణ్ కుమార్ ఆధ్వర్యంలో పావులా అనిల్‌కుమార్, పిట్టల హరీష్‌కిరణ్, కొరివి కరుణాకర్, జి చరణ్, కర్ర నవీన్‌కుమార్, బిశంకర్, సాయి ధనుష్, రుత్విక్ మేకల సిద్దార్థ పిట్టల అశీష్, బి జైలుదాసు తదితరులు పార్టీలో చేరారు.

● సివిల్స్ ర్యాంకర్‌కు అభినందన

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 82వ ర్యాంకు సాధించిన జనగాం జిల్లకు చెందిన సివిల్స్ విజేత మేరుగు కౌశిక్‌ను బండి సంజయ్‌కుమార్ అభినందించారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయానికి వచ్చిన కౌశిక్ మర్యాదపూర్వకంగా ఎంపీని కలిశారు.

చేతి పంపులను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

-'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

కరీంనగర్ రూరల్, ఏప్రిల్28: మండలంలోని దుర్శేడ్ గ్రామంలో చేతి పంపుల మరమ్మతు పనులను జిల్లా అధికారులు తనిఖీ చేశారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో 'చేతి పంపుల మరమ్మతులో నిర్లక్ష్యం' అనే శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్య ప్రకాష్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామ్మకృష్ణ బోర్ రిపేరు చేసిన అనిల్ కుమార్ దగ్గర అధికారులు విచారణ చేసి అతని వద్ద నుంచి స్టేట్ మెంట్ తీసుకున్నారు.

శనివారం దుర్శేడ్ గ్రామంలో మూడు బోర్లు రిపేరు చేయగా అందులో రెండు బోర్లు మరమ్మతులు చేస్తే రెండు పైపులకు గతంలో సైకిల్ ట్యూబ్ చుట్టి ఉన్నదని అనిల్ అధికారులకు తెలిపాడు. అవి తీసేసి పాత పైపులు కొంచెం రిపేరు చేసి పెట్టడం జరిగిందని రాత పూర్వకంగా రాసి ఇచ్చాడు. దీనిపై ఉన్నతాధికారులకు స్టేట్‌మెంట్ పంపుదామని ఎంపీడీవో జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, గ్రామ మాజి ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న అధికారులు

అ'పూర్వ' సమ్మేళనం

- గత స్మృతులను గుర్తు చేసుకున్న విద్యార్థులు
- ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు సన్మానం



హుజూరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మానకొండూర్, ఏప్రిల్ 28: మానకొండూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1973-74 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో 50మంది పూర్వ విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 50ఏళ్ల తర్వాత చిన్న నాటి మిత్రులు కలుసుకోవడం గొప్ప అనుభూతిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం 50 ఏళ్ల క్రితం గణితం బోధించిన ఉపాధ్యాయుడు జయప్రకాష్‌సింగ్‌ను సన్మానించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంప రాజేంద్రప్రసాద్, కొడిత్యాల మల్లేశం, యుండింటి సత్యనారాయణ, చందా విజయ, రవీందర్, యుండింటి ఆంజనేయులు, పప్పు వెంకటయ్య, రామయ్య, ప్రభాకర్, లక్ష్మి, నరేందర్‌తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకుని చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. ఆనాడు తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1992-93 పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులు రామస్వామి, రామచందర్, అనంతస్వామి, రవీందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

గన్నేరువరం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఒక్క చోట కలుసుకున్నారు. ముందుగా వారు చదువుకున్న పాఠశాలను సందర్శించి తరగతి గదులను గుర్తు చేసుకొని పాఠశాలలో మొక్కను నాటారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రామచంద్రం, స్వామిరెడ్డి, మల్లారెడ్డి, అటెండర్ రామస్వామి, మల్లేశంలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు న్యాత రమేశ్, బండి తిరుపతి, జీల ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, కూన కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: గోపాల్‌రావుపేట గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌లో 2000-01 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్క చోట కలుసుకున్నారు. అనంతరం వారికి బోధించిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

హుజూరాబాద్, ఏప్రిల్ 28: హుజూరాబాద్ బీజేపీ పట్టణ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షు డు లంకదాసరి గంగరాజుతో పాటు ముక్క మహేందర్, రాం నరేష్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వొడితెల ప్రణవ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రణవ్ నివాస గృహంలో ఆదివారం నాయకులు గుర్రం హరికృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు లంకదాసరి గంగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ముక్క మహేందర్, రామ్, నరేష్ ఉన్నారు.

సైదాపూర్: మండలంలోని ఎల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ డాక్టర్ గుండేటి సునీతారాణి, వెన్కేపల్లి విశాల వ్యవసాయ సహకార సొసైటీ డైరెక్టర్, న్యాయవాది గుండేటి జయకృష్ణలు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో కర్ణకంటి మంజులారెడ్డి, జునూతుల భాస్కర్‌రెడ్డి, కేశవైన అయిలయ్య, గుండేటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గంగాధర, ఏప్రిల్ 28: గంగాధర మండలం మల్లాపూర్‌లో కట్ట మైసమ్మ విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజ్‌గోపాల్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిరుమల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఆదరించాలి

వీణవంక, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం పేద ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వీటిని గుర్తించి ఆదరించాలని కోరారు. కార్యక్రమములో పార్టీ మండల అధ్యక్షుడు రామిడి అదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, నాయకులు పత్తి దేవేందర్‌రెడ్డి, గోవిందరెడ్డి, కోమాల్‌రెడ్డి, శ్రీనివాస్, గణేశ్, వీరారెడ్డి పాల్గొన్నారు.



నర్సింగాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేండ్ల రాజిరెడ్డి, యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

గంగాధర, ఏప్రిల్ 28: మోసపూరిత హామీల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. ఆదివారం గంగాధర మండలం గట్టుబూత్కూర్‌లో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, నాయకులు మహేష్, తిరుపతి, శ్రీధర్,రాంగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాగా కొండన్నపల్లిలో బీజేపీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

భగత్‌నగర్, ఏప్రిల్ 28: నగరలోని రేకుర్తిలో,ఇ 17, 18 డివిజన్‌లలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, నాంపల్లి శంకర్, పింగిలి ప్రతాప్‌రెడ్డి, ముదిమడుగుల లక్ష్మీరాజం, కీచర విష్ణు ప్రసాద్‌రెడ్డి, బండ రాకేష్, మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దేవరాజ్, గోదారి నరేష్, గోలి రమేష్ చంద్రకాంత్, జనగం రజిత, దుర్గం భూమయ్య, లింబారెడ్డి, మల్లెపూల శ్రీనివాస్, వంశీ, సురేందర్ తదితరులు పాల్గన్నారు.

●కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో భరత్‌నగర్ కాలనీలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కర పత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

●నగరంలోని సుభాష్‌నగర్‌లో బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నిఖిల్, ప్రణయ్, అవినాష్, సందీప్, వంశీ, ప్రేమ్, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా కూటమిదే అధికారం'

సుభాష్‌నగర్, ఏప్రిల్ 28: దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రానుందని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులు కంకణ బద్ధులై ఇండియా కూటమి గెలుపునకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల నివారించే కుట్రలో భాగంగానే బీజేపీ నాయకులు ప్రైవేటీకరణ అని అన్నారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాలు పది సంవత్సరాల కాలంలో దెబ్బ తిన్నాయాని ఆర్థిక వేత్తలు చెబుతున్నారని అన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడం కోసం మతం, దేవుడు, ధర్మమనే పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంట్ స్థానాల్లో బిజేపి, బిఆర్ఎస్‌లను ప్రజలను విస్మరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

'రజకులను గుర్తించని పార్టీలకు బుద్ధి చెబుతాం'

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 28: రజకులను గుర్తించని పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో మనుగడ లేకుండా చేస్తామని తెలంగాణ రజక సంఘం (టిఆర్ఎస్) హెచ్చరించింది. ఆదివారం నగరంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ మాట్లాడుతూ కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజకులను ఆంధ్రపాలకులు, బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాత్కాలిక ప్రయోజనాలకే పరిమితం చేసి చిన్నచిన్న హామీలు అమలు చేస్తున్నా మౌలిక డిమాండ్లను పరిష్కరించడం లేదని ఆవేదన చెందారు. మే 5న పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో తీర్మాణం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి శంకర్, ఉపాధ్యక్షుడు పైడి కొమురయ్య, రాపాల శంకర్, అధికారప్రతినిధి కాల్వ మల్లేశం, రాష్ట్ర ఆర్గనైజర్ పొన్నాల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు నంగునూరి ఎల్లయ్య, వెదిర వెంకటేశ్ పెండ్యాల ప్రశాంత్, జంగలపల్లి మహేశ్ తదితరులుపాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి'

గణేశ్‌నగర్, ఏప్రిల్ 28: భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజలు ఓటర్లదే అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలకు సవాళ్లు: ప్రజలు, ఓటర్ల బాధ్యత అనే అంశంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత భారత ప్రజాస్వామ్య పరిస్థితి గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మాణంలో ఓటర్లు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అవినీతి రహిత ప్రభుత్వా నిర్మాణంలో ఓటర్లదే కీలక బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమానికి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించారు. న్యాయవాది రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు నిజాయితీగా వ్యవహరించి ప్రజా సమస్యలపై అవగాహన కలిగి స్థానిక సమస్యలపై తన గళం వినిపించే వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు.

ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యం
- ఉచిత ప్రయాణమని విద్యార్థులను పట్టించుకోవడం లేదని ఆవేదన

గన్నేరువరం, ఏప్రిల్ 28: ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యార్థులు, మహిళలు అవస్థలు పడుతున్నారు. బస్‌స్టాప్‌లో విద్యార్థులు, మహిళలు నిలబడి ఉన్నా వారిది ఉచిత ప్రయాణమని సిబ్బంది పట్టించుకోక పోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రం నుంచి ఆదివారం ఇంటర్ గురుకుల ఎంట్రన్స్ ఎగ్జాం కోసం కరీంనగర్ వెళ్లేందుకు ముగ్గురు విద్యార్థులు ఉదయం బస్సు కోసం రోడ్డు పక్కన వేచి చూస్తున్నారు. బస్సు రావడంతో ఆపమని చేతులు ఎత్తారు. డ్రైవర్ వీరిని గమనించినప్పటికీ బస్సును ఆపకుండా నిర్లక్ష్యంగా ముందుకు వెళ్లిపోయాడు. పరీక్షకు హాజరుకావాలన్న ఆత్రుతతో విద్యా ర్థులు బస్సు వెనకాల కొద్ది దూరం పరిగెత్తారు. మరో వ్యక్తి బస్సును వెంబడించి బస్సును ఆపించాడు. దీంతో విద్యార్థులు బస్సులో ఎక్కారు. ఉచిత ప్రయాణం చేస్తున్నారనే విద్యార్థులు, మహిళలను సిబ్బంది పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మానకొండూర్, ఏప్రిల్ 28: మండలంలోని లలితాపూర్ గ్రామంలో గల మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో పట్నాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నల్లంగి ఐలయ్య, మారం ఐలయ్య, ఉపాధ్యక్షులు డైరెక్టర్లు మర్రి లచ్చయ్య, దాడి సంపత్, మర్రి కొమురయ్య, దాడి లింగయ్య, మదుగాని భూమయ్య, దాడి మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను గెలిపించాలి

ఇల్లందకుంట, ఏప్రిల్ 28: బీసీ బిడ్డను అధిక మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపి ఆత్మగౌరవాన్ని కాపాడాలని బీజేపీ యువ నాయకుడు మ ట్ట పవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కనగర్తి గ్రామంలో గడప గడపకు బీజేపీ అనే నినాదంతో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమా ర్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బండి రాజు, సతీష్, మల్లయ్య, కిరణ్, సుధాకర్, రాజయ్య, సమ్మారావు, శ్రీనాథ్, అక్షిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.